
# అల్లరి

ALLARI



రంగులేయండి

## చెప్పుకోండి

- ఎగిరే పిట్ట, రెక్కలు లేని పిట్ట! ఆటలాడుకునే పిట్ట, పిల్లల పిట్ట!!?

  **- గాలిపటం**

- మంచి సువాసన ఉన్నా.. పూజకు పనికి రాని పువ్వు?


  **- మొగలిపువ్వు**

- ఎర్రని ముక్కు, తెల్లని ఒళ్లు. పొడుగ్గా పుట్టి.. పొట్టిగా పెరుగుతుంది?

  **- కొవ్వొత్తి**



## పెద్దల మాట



**వీరోచిత కార్యాల సుగంధమే.. కీర్తి.**

**- సోక్రటీస్**

## టంగ్ ట్విస్టర్



Brisk brave brigadiers brandished broad bright blades, blunder busses, and bludgeons balancing them badly.


## హిందీ కథ

# డంబాలు

...✍ పత్తిపాక మోహన్


**నసీరుద్దిన్,** ఆయినె దోస్తులు ఒకపారి చాయి దుకాండ్ల కూసొని చాయి, సమోస తింటుండ్లు. అండ్ల ఒకడు.. ''నేను మొన్న మా పొలంల శెయ్యంత పొడువున్న దోసకాయె పండిచ్చిన'' అంట డంబాలు గొట్టవట్టిండు. నేనేమన్న తక్వనా అని ఇంకోడు.. ''అరే! నేను పోయిన పండుక్కు గొర్రె పొట్టేలంత తర్బూజ పండిచ్చిన! దాంతోని షర్బత్ జేత్తె ఊరంత తాగిండ్లు!'' అంట కొయ్యవట్టిండు. మూడోడు జర్రంత ముందుకువోయి.. ''అరేయ్! మీయన్ని శిన్నశిన్నయి. పోయినతాపకు మా శేన్ల ఏనుగంత పెద్ద క్యాబేజీ దీసినం!'' అంట అన్నడు. ముగ్గురు నసీరుద్దిన్‌కెల్లి సూసుకుంట.. ''క్యా మియా! మేమంటె ఏందో తెలిశిందా!?'' అంట అన్నరు. ''మీ అంతగాదు గాని, నిన్న పట్నంకెల్లి నూరడుగుల డేకిష గొనుక్కచ్చిన!'' అంట జెప్పిండు. గా ముచ్చటిన్న మూడోడు.. ''నూరడుగుల డేకిషనా!? దాంతోని ఏం జేత్తవు?'' అంట అడిగిండు. ''ఏంలేదు! నువ్వు వండిచ్చే ఏనుగంత క్యాబేజీలు అండ్లనే అండాలె గదా! అందుకే దెచ్చిన!'' అంట జెప్పిండు నసీరుద్దిన్.





**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 7 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**

## మీకు తెలుసా?



**ఫ్లెమింగో పక్షులు..** లేత గులాబీ రంగు ఈకలతో అందానికే అసూయపుట్టేలా కనిపిస్తాయి. పక్షి ప్రేమికులనే కాదు, సామాన్యులనూ చూపు తిప్పుకోనివ్వకుండా చేస్తాయి. వాటి అందమంతా.. ఆ గులాబీ రంగు ఈకల్లోనే ఉంటుంది. అయితే, ఫ్లెమింగోలు పుట్టుకతోనే గులాబీ రంగులో ఉండవు. చిరుప్రాయంలో అవి బూడిద రంగులో ఉంటాయి. పెరుగుతున్న కొద్దీ.. వాటి ఈకలు గులాబీ రంగులోకి మారుతాయి.

## తేడాలు కనుక్కోండి



**కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.**

## పద్యం - భావం

**పందిపిల్ల లీను పదియు నైదింటిని**
**కుంజరంబు లీను కొదమ నొకటి**
**యుత్తమ పురుషుండు యొక్కడు చాలడా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** పంది ఒక్కసారే పదిహేను పిల్లల్ని కంటుంది. కానీ, ఏనుగు మాత్రం ఒక్క పిల్లకే జన్మనిస్తుంది. కాబట్టి.. ఎక్కువ సంతానాన్ని కనడం కన్నా.. గుణవంతుడైన వాడు ఒక్కడే మేలు.